## అక్షసంబంధమైన కట్టడపురాయి నెం - 145

# దేవుని యొక్క సన్నిధిలో నిలిచియుండుట

## (Abide in the presence of God)

పరి. యోహాను 15:5-7, “ఎవడు నాయందు నిలిచియుండునో, నేను ఎవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును: నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును, మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు. అవికాలిపోవును. నాయందు మీరును మీయందు నామాటలును నిలిచియుండిన యెడల మీకు ఏది ఇష్టమో. అడుగుడి, అది మీకు అనుగ్రహించ బడును.”

అది నీవు సమీపించు విధానమైయున్నది. అది దాని వైఖరిని తీసుకొంటుంది. మనము యేసు క్రీస్తు యొక్క సన్నిధిలో యున్నామని నమ్ముచున్నాము, అయితే ఫలితములు ‘తెచ్చుట, నీ వైఖరియై యున్నది. ఇక్కడ మెకానిక్స్ యున్నవి, మరియు అలాగుననే డైనమిక్స్ యున్నవి. నీవు కేవలము ప్రారంభించినట్లైతే, మిగిలిన దానిని దేవుడు చేస్తాడు. (1) మెకానిక్స్ యంత్రము, డైనమిక్స్ దానిని కదిలించే శక్తి (తె.త.దారుడు).

కొన్ని మంచి మాధుర్యమైన పాటలు, మిక్కిలి నిమ్మళమైనవి. అది పరిశుద్ధాత్మ యొక్క సన్నిధిని కూటములోనికి తెస్తుంది. (2) సంఘము వర్తమానమును వినుట ఆరంభమైనదని మరియు గ్రహించుట ఆరంభమైనదని, నేను నమ్ముతాను. కాని, స్నేహితులారా, వినండి, మనము తప్పక కుమారుని యొక్క సన్నిధిలో ఉంచబడవలసి యున్నది, మనము తప్పక పండవలసియున్నది. మన విశ్వాసము పండలేదు. మానసికముగా దేవుడు మనకిచ్చిన వర్తమానమును మనము విను చున్నాము.. ఆయన మనకు చూపిన సూచనలను చూస్తున్నాము, మరియు బైబిలు ద్వారా అది ఆవిధముగా బుజువు చేయబడుటను చూస్తున్నాము కాని, ఓ, అది లేతగా మారువరకు, సంఘము ఎలా ఆయన సన్నిదిలో యుంచబడవలసి యున్నదో, నీకు తెలుసా, అది ఆత్మలో తియ్యగా మారువరకు ఆప్రకారము అది క్రింది వరకు

స్నానము చేయగలదు. కొన్నిసార్లు, వర్తమానము మాట్లాడు చుండగా, నీకు అది ఖఠినముగా అనిపిస్తుంది. కాని నీవు దానిని బ్రద్దలు చేయవలసియున్నది, కారణమేమనగా మేకు అది గట్టిగా పట్టుకొనుటకు, నీవు తప్పక దానిని లోనికి దిగగొట్టవలసి యున్నది. అయితే సంఘము దానిని ఒక సారి పొందగానే, అప్పుడు ఎన్నుకొనబడిన వారు, దేవుని యొక్క సన్నిధిలో వేరుచేయ బడతారు, అది ఎత్తబడుటను తీసుకొన్నప్పుడు, అక్కడ వారు ఎత్తబడుటలో యుంటారు.

ఇప్పుడు తొక్కలో నుండి బయటకు వచ్చుట ప్రారంభించండిబీ మీరు గోధుమలోనికి వెళ్ళుచున్నారు, అయితే కుమారుని యొక్క సన్నిధిలో ఉంచబడండి. నేను చెప్పిన దానికి ఏదీ కలపవద్దు. నేను చెప్పిన దాని నుండి ఏదీ తీసివేయవద్దు. కారణమేమనగా నేను సత్యమును మాట్లాడుచున్నాను (యోహాను 17:17), నేను ఎరిగినంతవరకు, తండ్రినాకు ఇచ్చియున్నట్లుగా చూడండి? దానికి ఏదీ కలపవద్దు, సరిగ్గా నేను చెప్పిన దానినే చెప్పండి. దాని విషయమేమనగా, వచ్చిప్రభువైన యేసును వెతకమని ప్రజలకు కొంచెము చెప్పండి (యిర్మీయా 29:13-14) తరువాత నీకై నీవుగా తిన్నగా ఆయన సన్నిధిలో ఉ ంచుకొనుము, సరిగ్గా ఆయనను ప్రేమించండి, ఓ, ప్రభువైన యేసు, దేవుని యొక్క కుమారుడా, నేను నిన్ను ప్రేమించుచున్నాను. నా హృదయమును మృధువుగా చేయుము. ప్రభువా, మురికినంత, లోక ప్రేమనంతా నానుండి దూరముగా తీసివేయుము (1 యోహాను2:15-17), మరియు ఈ ప్రస్తుత ప్రపంచములో నన్ను పరిశుద్ధముగా జీవించనిమ్ము." (3)

పండుటకొరకు కుమారుని యొక్క సన్నిధిలో ఉంచబడము. అది ఖచ్చితముగా. "మనము ఏమి మాట్లాడుచున్నామో, ఆ వాక్యము ముందుకువచ్చి జీవించుటకు గాను, నీ హృదయములోనికి అది పండవలసియున్నది. (కీర్తన 119:11) అవునండి. అప్పుడు నీకు ఎంత మాత్రము సందేహములుండవు, పరిశుద్ధాత్ముని నీకు దానిని బయలు పర్చనిచ్చినట్లైతే..(4)

గోధుమలు సూర్యుని-వెలుగు యొక్క సన్నిధిలో యుంచబడి, మనము జీవించుచున్న ఘడియను ఎందుకు చూడలేదు? పెంతికొస్తు కేవలము వర్తమానమునకు ఆశ్రయమునిచ్చి, అది చెదరగొట్ట బడువరకు, దానికి తెరువబడిన ద్వారము నిస్తుంది,

మరియు గోధుమలు పండుటకొరకు కుమారుని యొక్క సన్నిధిలో యుంచబడుతాయి.

అక్కడ ఏ సంఘశాఖయు యుండదు, మీరు సరిగ్గా గుర్తుంచుకోండి. దరి దాపుగా మూడు సంవత్సరముల తరువాత, ఒక ఉజ్జీవముపై ఒక సంఘశాఖను ప్రారంభించుట “తప్పు, అక్కడ ఎన్నడూ ఏమి యుయుండ లేదు.

ఈ చివరి దినములలోని దేవుని యొక్క ఈ గొప్ప అద్భుత ఉద్యమము, (3) అది ఇరువది సంవత్సరములు వెళ్ళియున్నది, మరియు అది ఒక సంఘశాఖ నుండి ఒక పదిలక్షల వెళ్ళు దూరములో యున్నది, ఎల్లవేళలా ఇంకా ముందుకు వెళ్ళుచున్నది. తొక్క దూరముగా లాగుకొనుచున్నది, ఏవిధమైన సహకారములేదు, దానితో ఏమియు లేదు. చూడండి? అది ఎల్లప్పుడు దానినుండి దూరముగా లాగుకొంటుంది. అక్కడ ఇంక ఎంతమాత్రము ఏమి మిగలదు. ఇప్పుడది గోధుమయై యున్నది. కాని మనము ఎంతో పచ్చిగాయున్నాము. అది నిజము. కుమారుని యొక్క సన్నిధిలో పరిపక్యము చేయబడవలసి యున్నదిబీ దానికి యున్నదంతయూ అదే. ఎంతో పచ్చిగా యున్నది. మనకు యధార్ధత లేదు, పవిత్రత లేదు, మనమధ్యమనము తప్పక తెలుసుకొన వలసిన దేమనగా, అదే దేవుని యొక్క సజీవమైన ఆత్మ, ఆయన వాక్యములో కదులుచూ, ఇంకనూ మనము సంగతులను చూపవలసి యున్నది. (యోహాను 16:13) (5)

మరొకసారి: ఈ రోజున వర్తమానముతోయున్న విషయమేమిటనగా, దానిని హృదయములలో పొందినవారు, ముగ్గుట కొరకు కుమారుని యొక్క సన్నిధిలో, తప్పక ఉంచబడవలెను. చూడండి? నీవు వర్తమానమును ఏరుకొనగలవు, మరియు అప్పుడు నీలో నుండి పచ్చిదానినంతా, కుమారుడు ముగ్గచేసి, మిమ్ములను పరిపక్వమైన, క్రైస్తవులుగా తయారు చేయనిమ్ము (హెబ్రీ 5:12-14, లూకా 8:14). నా భావము నీవు చూస్తావా? దేవుడు త్వరలో తన సంఘమును స్వీకరించుటకు వచ్చుచున్నాడు, మరియు మనము ఆయనను స్వీకరించుటకొరకు, ఆ విధమైన క్రైస్తవులను మనము తప్పక కలిగియుండాలి. గోధుమలు తప్పక ముగ్గాలి, మంచిది.

వారి వేధాంత పండితులకు వ్యతిరేకముగా కేకలు వేసిన, ఆప్రవక్తయైన, ఎలీయా మాటను వినండి, దేవుడే స్వయముగా మాట్లాడినట్లుగా అతడు మాట్లాడాడు.

అతడు దేవుడై యున్నట్లుగా ఏలీయా మాట్లాడి యున్నాడు. నేను పిలుచు వరకు మంచుసహితము దేశముపై పడదు. తె.త.దారుడు (1 రాజులు 17:1). ఆమెన్, అవునండి. ప్రవక్త ఎంత దీర్ఘకాలముగా దేవుని యొక్క సన్నిధిలో యుండి యున్నాడంటే.... పాత నిభంధన ప్రవక్తలు, లేక ఏసమయములోనైనా వారు దేవుని యొక్క సన్నిధిలో జీవించినపుడు, చివరకు వారు వాక్యముగా మారారుబీ వారి యొక్క వర్తమానము దానికై అది వాక్యమైయున్నది. మరియు గుర్తుంచుకోండి, అతడన్నాడు, "యెహోవా ఈ లాగు శెలవిచ్చుచున్నాడు." మరియు అప్పుడు ఆమనుషులు, దేవుని నుండి ఆ వర్తమానములను కలిగి (4) యుండిరి, మరియు వారు ఎంతగా తమ యొక్క సొంత ఆలోచనతో చుట్టబడియున్నారనగా... అదివారి ఆలోచనకు వ్యతిరేకముగా యుండియున్నది, వారు తిన్నగా దానిని చూసి యుండక పోవచ్చు. అయితే వారు, "యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు." అని వాక్యమును మాట్లాడు చుండిరి.

"నేను దాని కొరకు పిలుచువరకు, అక్కడ ఏమాత్రము వర్షము రాదు." ఓ, ఎలాటి వాఖ్య, అతడు దేవుని యొక్క సన్నిధిలో యుండి యున్నాడు, మరియు ఎంతో పరిపూర్ణముగా సత్యమని బుజువు చేయబడ్డాడు. మరిము గుర్తుంచుకోండి, అది ఆమోసు 3:7 ను కూడా వెంబడిస్తుంది. తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలు పరచకుండా, ప్రభువైన యెహోవా ఏమియు చేయడు." (7)

అతని యొక్క చిన్నప్రయాణము, అప్పుడు ఎంతో ఎక్కువైనదై యుండలేదని అతడు గుర్తుంచుకొనెను. అతడు ఏమని మొర్రపెట్టాడు? అతని యొక్క వరము అతనిలో సరిగ్గా పనిచేసి యుండలేదని, అతడు ఎరిగియుండెను. అతడన్నాడు, ప్రభువా, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను, మరియు నేను అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్య నివాసము చేస్తున్నాను." మరియు అప్పుడు దూత, చూడండి, అది భయంకరమైన సంగతి, అతడన్నాడు. నాకు శ్రమ (యెషయా 6:5-7), కేకలు వేయుట మరియు అరచుట, విషయము అదికాదు. విషయము అది మంచిదే ఇప్పుడు గుర్తుంచుకోండి, అది తప్పు అని నేను తీర్పు చేయుటలేదు. కాని నేను మీకు చెప్పేది ఏమిటంటే, దానిని గూర్చికాదు నేను మాట్లాడేది. అది దేవుని

యొక్క శక్తి మరియు దేవుని యొక్క సన్నిధై యున్నది. అది ఎలాటి భయమును తెస్తుందనగా, చివరకు నీవు ఆయనసన్నిధిలో పక్షవాయువు గల వానిగా యుంటావు (దానియేలు 10:7-9). మీరు ఎల్లప్పుడూ గుర్తుంచుకొంటారు. మీరు దానిని గుర్తుంచు కొన్నారు. మరియు యెషయ జీవించినంతకాలము దానిని గుర్తుంచుకొన్నాడు, నేను ఊహిస్తాను, రంపములు అతని దేహము గుండా కోస్తున్నప్పుడు, ఆ దూతలు ఇంకను "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, ప్రభువైన దేవుడు", అని కేకలు వేయుట అతనికి గుర్తున్నది. నిశ్చమయయముగా.

యాకోబు యొక్క చివరి ఘడియలలో, దేవుని యొక్క దూతలు పైకెక్కుటను, క్రిందికి దిగుటను అతడు గుర్తు చేసుకొనగలడు, అది అతనికి ఎలాంటి భయంకరమైన విషయమై యున్నదో (ఆది 28:12-17) అది ప్రజలు, అది ఏమైయున్నదో అని తలంచేది కాదు. అది ఏదో భిన్నమైనది. మనకు అవసరమైన దేమనగా, మనము ఆయన సన్నిధిలోనికి వచ్చి, ఆయనను గుర్తుంచుకొనుటయే, అదేమనగా ఆయన మనలను ఇక్కడకు తమాషా కొరకు తేలేదు, కాని సేవకొరకు, ఆయన కొరకు పనిచేయుటకు మనలను లోనికి తెచ్చాడు. (8)

ఇప్పుడు, పరలోకపు స్థలములలో ప్రోగుచేయబడి యున్నాము, దానిభావము ఆనందించుట కంటే ఇంకా ఎంతో ఎక్కువగా యున్నది. పరలోకపు స్థలములలో (ఎఫెసీ 2:6-7) నీవు నిజముగా క్రీస్తుతో సమావేశ మైనట్లైతే, అది భీతిగొలిపే కార్యము, ప్రభువు యొక్క దూత ప్రక్కన నిలబడుట, కేవలము నీవు కేకలు వేస్తూ, అరుస్తూ యుంటావని నీవు అనుకొంటావా? అది అది కాదు. అది దరిదాపుగా అది మరణ మగునట్లుగా నిన్ను భయపెడుతుంది. చూడండి? కాబట్టి మీరు చూడండి, ఆనందించుటలో మరియు బుడగలు వేసే నృత్యములో అక్కడ భేధమున్నది (అది మంచిదే), తరువాత యధార్థమైన విషయము నొద్దకు వచ్చుటలో తేడా యున్నది. చూడండి, చూడండి? అక్కడే అది భయముగా వుంటుంది... అది ఒక భీతి గొలిపించు కార్యమై యున్నది. నీవు తప్పిపోయి యున్నావని భయపడుట కాదు, కాని నీవు నిజముగా, నీవు దూతల సమూహము ముందు, మరియు పరిశుద్ధాత్ముని యొక్క సముఖములో అక్కడ నిలబడి యుండుట. (9)

ఆ అగ్ని గోళము యొక్క సన్నిది అక్కడ గదిలో వ్రేలాడుచుండగా, ఆ ప్రత్యక్షతలు, చివరకు... ఓ, సోదరుడా. ఒక చిన్న బాలుడిగా యున్నప్పటి నుండి నేను దానిని చూసినప్పటికి అది... అది నాదగ్గరకు వచ్చే ప్రతిసారి, అది నన్ను వేగిర పర్చుతుంది. ఆయన దరిదాపుగా  నన్ను స్పృహలేని స్థితిలో యుంచుతాడు. నీకు ఎన్నడూ అది అలవాటులేదు, నీవు చేయలేవు, అది ఎంతో పవిత్రమైనది. (10)

ప్రభువైన దేవా, బయటకు దూరముగా లాగబడి, కనిపెడుతున్న పెండ్లి కుమార్తెను నేను అడుగుచున్నాను, వారులోక సంభంధమైన ప్రతిదాని నుండి వేరగుదురుగాక (2 కొరింధీ. 6:17-18). ఆయన ప్రేమతో, ఆయన వాక్యముతో స్నానము చేయించుచున్న, దేవుని కుమారుని యొక్క వెచ్చటి సూర్యకాంతి యొన్న సన్నిధిలో వారు తప్పక యుంచబడుదురు గాక. ప్రియమైన దేవా, దానిని దయచేయుము! (4)

నేను ఇండియా దేశమును గూర్చి, ఆఫ్రికా దేశమును గూర్చి ఆలోచిస్తున్నప్పుడు ఆ కోట్ల మంది అన్యులు, కనికరము కొరకు మొఱ్రపెట్టుచూ కేకలు వేయుచున్నారు, ఎవరు వెళతారు? ఒక కరపత్రమును వారికి ఇచ్చుట కాదు, కాని యేసు నొద్దకు వారిని తెచ్చేవారెవరు? మోషేవలె, ఆయన సన్నిధిలో యున్న ఎవరో (నిర్గమ 3:1-10) అక్కడకు వెళ్ళి వారికి నిజమైన విడుదలను చూపించాలి, వారిని ఒక సంఘములో చేరనిచ్చుట కాదు. ఏదో కరచాలనము చేసి, ఒక సిద్ధాంతమును కలిగియుండుటకాదు, కాని వారి ఆత్మలకు విడుదలను తెచ్చుట, ఎవరో చక్కని దైవభక్తి గల మనిషి..

ఈ మధ్యనే ప్రభువు యొక్క దర్శనమును గుర్తు చేసుకొంటాను, దానిని నేను ఇక్కడ చెప్పుట మీకు గుర్తున్నదా? ప్రభువు యొక్క మాధుర్యత ఆ ఉదయమున చెప్పింది, "నీవు ఎక్కడకు వెళ్ళినా, దేనికీ భయపడవద్దు, తప్పిపోని యేసుక్రీస్తు యొక్క సన్నిధి, నీవు ఎక్కడికి వెళ్ళినను నీతో యుండును" (హెబ్రీ 13:5-6) కాబట్టి అది ముగించబడినది అని దేవుడు చెప్పు వరకు, సాతానుడు నన్ను చంపలేడు, వాడునన్ను చంపలేడు. చూడండి? వాడు  దానిని ప్రయత్నిం చేయవచ్చు కాని దానిని చేయుటలో వాడు ఎన్నడూ సఫలము కాడు. (12) కాని ప్రతిరోజు ఆయన

సన్నిధిలో మనము నడుస్తున్నామని నమ్మేట, ఎలాటి ఒక  భాగ్యమైయున్నది. (13)

యేసు ఇక్కడ యుండుటకు బదులుగా, పరిశుద్ధాత్మయొక్క సన్నిధి ఈ లోకములో యున్నది, అది ఋజువు చేయునదేమనగా, ఆ నీతిమంతుడైన యేసు తండ్రి యొద్దకు వెళ్ళాడు. కాని యోహాను 14:18లో అది ఇంకా చెపుతుంది. "నేను మిమ్ము్మను అనాధలనుగా విడువను, నేను మీ యొద్దకు వస్తాను."

ఆయన ఆధరణకర్తను పంపాడు. ఆయనే ఆధరణ కర్తయై యున్నాడు. నిజమైన సంఘము మీదికి ఆత్మరూపములో ఆయన తిరిగి వచ్చాడు. సంఘము మధ్యలో ఆయనే ' నమ్మకమైన, సత్య సాక్షియై యున్నాడు (ప్రకటన 3:14). కాని ఒక రోజున ఆయన శరీరములో తిరిగి రాబోవుచున్నాడు (జెకర్యా 12:10:13:6) ఒకే జ్ఞానము గల సర్వాధికారి ఎవరో అప్పుడు ఆయన బుజువు చేస్తాడు, అది ఆయనే, మహిమ, ప్రభువైన యేసుక్రీస్తు (14)

ఆయన సన్నిధిలో నీవు నిలబడినపుడు, నీవు తప్పక దోషారోషణగా యుంటావు. నీవు మెధడిష్టు విధానములో వెళ్ళినా, లేక బాప్టిషు విధానములో లేక యేవిధానములో వెళ్ళినా, నీవు తప్పక దోషారోపణగా యుంటావు, ఎంతో దోషారోపణగా యుంటావు. నీవు చివరకు...అది నిన్ను చంపివేస్తుంది. అది నిజము. అది నిన్ను చంపుతుంది. నీలోక సంభంధమైన జీవితము తిన్నగా అక్కడ చనిపోతుంది. దేవుని యొక్క సన్నిధిలో నిన్ను నీవు ఎంత దోషారోపణా ఎంచు కొంటావంటే, చివరకు నీ లోక సంభంధమైన జీవితము అక్కడే తిన్నగా చనిపోతుంది. నీవు ఆయన సన్నిధిలో నిలబడినపుడు, నీ పాపపు ప్రశ్న సమాప్తమవు తుంది. (7) ఆ లాగున నీవు చూసినపుడు, నీవు నిశ్చయముగా జీవిస్తావు. కారణము నీవు చనిపోయావు. నీవు తిరిగి జీవించే ఒకే మార్గము, నీవు తిరిగి జీవించునట్లు మొదటిగా చనిపోము...

ఇప్పుడు, నేను దేని యొద్దకు వచ్చుచున్నానో, నీవు చూడు, జన్మ అనగా ఏమై యున్నదో నీవుచూడవా, క్రొత్త జన్మ. తిరిగి జన్మించుటకు గాను, నీవు మొదట చనిపోవలసి యున్నది.(యోహాను 12:20-25) ఇంకా లోక కార్యములను నీవు ఇంకనూ కలిగి యున్నట్లైతే, నీవు తిరిగి జన్మించి యుండలేదు (1 యోహాను 2:15)

నీ మీద ఇంకనూ లోక సంభంధమైన కార్యములు వ్రేలాడు చుండగా, నీవు తిరిగి జన్మించి యున్నావని ఎలా నీవు చెప్పుకొనగలవు? (యోహాను 3:1-8) చూడండి? నీవు ఎలా దానిని చేయగలవు? (15)

పరి లూకా సువార్తలోని 7:36-50 లో పాపాత్మురాచైన స్త్రీని గూర్చి ఆలోచించండి. ఆమెలోనికి పరుగెత్తింది. ఆమె ఆయనకు ఎంతో దగ్గరగా వెళ్ళింది మరియు ఆమె ఎంతో దోషిగా భావించింది. ఆ విధముగానే ఒక నిజమైన పాపాత్ముడు భావిస్తాడు: దోషిగా (16) క్రిందికి చూసింది, మరియు ఆమె హృదయము వాసిపోవుట ప్రారంభమైనది.

ఆయన సన్నిధిలో యున్నానని ఆమె ఎరిగియుండెను. ఆయన సన్నిధిలోనికి వచ్చినపుడు అక్కడ ఏదో సంభవిస్తుంది. ఆమె చెంపల మీదగా కన్నీరు కారుట ఆరంభమగుటను ఆమె గమనించిది, మరియు అక్కడ ఆమెనిలబడి ఆ అత్తరు బుడ్డి పట్టుకొని వణికిపోవు చుండెను. ఆమె ఆయన పాదముల మీద పడినది. ఆమె అనుకొంది. నేను పైకి చూడలేను. నేను ఎంతో మురికిగా దోషిగాయున్నను, నేను పైకి చూడలేను". కాబట్టి ఆమె ఏడ్వటం ప్రారంభించింది. కన్నీరు ఆయన పాదముల మీద పడుట ఆరంభమైనది తె.తా. దారుడు. ఆరీతిగా ఆమె ఆమె కన్నీళ్ళతో ఆయన పాదములను కడిగింది, తన చేతులతో ఆయన పాదముల మీద యున్న కన్నీటిని తుడిచి వేయుటకు ప్రారంభించి, వాటిని కడుగుట ప్రారంభించింది. (17)

చింతలోయున్న ప్రతివ్యక్తిని నేను ఆయనను సిఫారస్సు చేయుచున్నాను. నిరీక్షణ లేని మీకు నేను ఆయననను సిఫారసు చేయుచున్నాను. ఆయన సన్నిధిలో ఎన్నడూ యుండనివారు, మీరు చేయవలసిన. ఒకే కార్యమేమనగా మీ పాపములను. ఒప్పుకొని, నీవు పొరపాటైయున్నావని గ్రహించుటయే (1మోహాను. 1:9) మరియు ఈ రాత్రి నియమింపబడిన, ఆ దూత పరిశుద్ధాత్మగా పిలువబడినవాడు మీ పాపములన్నిటిని తీసి వేయును, అప్పుడు నీవు మొర్రపెడతావు "ప్రభువా ఇక్కడ నేనున్నాను, నన్ను పంపుము" నేను ఆయనను ప్రేమిస్తాను. నీవు ప్రేమించవా? ఆయన సన్నిధిలో జీవించుట.

కీర్తనలు 16:8లో దావీదు అన్నాడు. "సదాకాలము యెహోవా యందు నాగురి నిల్పుచున్నాను". అది చేయుటకు ఒక మంచి కార్యమైయున్నది. కాబట్టి

అతడు దానిని  గూర్చి కంగారుపడడు. ఆయన సన్నిధి యొక్క స్పృహను అతడు కలిగి యుండగోరు చున్నాడు. కాబట్టి దావీదు అన్నాడు, "ఎలప్పుడు నేను నా ప్రభువును ముందుంచుకొని యున్నాను." ఇప్పుడు దావీదునైన నేను ఎల్లప్పుడు దేవుని యొక్క సన్నిధి స్పృహను, "ప్రభువును నా ముందుచుకొని యున్నాను." ఈ దినమున మన అందరికి అది ఒక మంచి పాటము కాదా? ప్రభువును నీ ముందుంచుకొన్నపుడు, ఆ ప్రకారము ఆయన సన్నిధి యొక్క స్పృ హను నీవు కలిగి యుంటావు. ఆయనను మొదట యుంచుము, ఎందుచేత? నీముందు  ఆయనను మొదట యుంచుము, ఎందుకు? నీవు ఎడతెగకుండా దేవుని యొక్క సన్నిధిలో యున్నావని నీవు గ్రహించినప్పుడు, అప్పుడు నీవు పాపము చేయవు. దేవుడు నీ చుట్టూ యున్నాడని నీవు గ్రహించినపుడు నీవు ఏమి చెపుతావో గమనించు. (11)

ఆయన యొక్క సన్నిధిలో జీవించుటనుబట్టి మరియు ఆపత్కాలములో ఆయన నమ్మదగిన సహాయకుడని ఎరిగియుండుటను బట్టి మనము ఎంత సంతోషముగా యుండాలి.  (కీర్తన 46:19,18) అయితే ఈ ఘడియ వచ్చింది, అదేమనగా ప్రతి రాజ్యము దూరముగా ఎ దానికి దారి ఇవ్వాలి తె.తా. దారుడు. కారణమేమనగా అక్కడ ఒక దేవుని యొక్క రాజ్యమున్నది, అది పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము ద్వారా మరియు యేసుక్రీస్తు యొక్క సన్నిధి ద్వారా అది మానవ హృదయములో స్థాపించ బడుతుంది. (లూకా 17:20-21, 1కొరింథీ 4:20) మరియు క్రీస్తు, ఆయన యొక్క వధువు నొద్దకు వచ్చి ఒక రాజ్యమును స్థాపిస్తాడు, అది ఎన్నటికి నిష్క్రమించదు. ఆ రాజ్యము లోకి నీవు ఎలా వెళ్ళగలవు? నీవు దానిలోనికి జన్మించి యున్నావు. (19)

క్రీస్తుతో నీ యొక్క సహవాసము, అయితే వారికి ఒక సహవాసము కావాలి. వారు దానిని తట్టుకొనలేరు వారు పొందగోరుచున్నారు... బాగుంది, సంఘములో ఒక చిన్నగుంపులు పైకి లేస్తాయి. సంఘ కాపరులైన మీరు, దానిని మీరు ఎరుగుదురు. చూడండి? వారు చెప్పియున్నట్లుగా, "ఒకే ఈకేలు గల పక్షులు, కలిసి ఎగురుతాయి..." కాని సోదరులారా, మనము తిరిగి జన్మించినట్లైతే, నీవు తీసుకొనేది ఆ దృక్పదము కాదు.  నీవుచూడు, లేదు.

ఇప్పుడు, మన సోదరులలో ఏదైనా పొరపాటును, మనము చూసినట్లైతే, మనము  దాని కొరకు ప్రార్థించి, దానిని దేవుని ముందుంచి, తిరిగి అతనిని దేవుని

యొక్క సన్నిధిలోనికి తెచ్చువరకు, ఆ మనిషిని ప్రేమిద్దాము. అదే విధానము, దానిని చేయుమార్గము నిజముగా అదియే. యేసు చెప్పాడు, నీకు తెలుసా... అక్కడ గురుగులు లోపల యున్నాయి. కారణము యేసు చెప్పాడు అవి అక్కడ యుంటాయని, కాని వాటిని పెరకవద్దు. దానితో పాటు మీరు గోధుమలను పెరుకుతారు, చూడండి? వాటిని ఒంటరిగా విడిచిపెట్టండి. సమయము వచ్చినపుడు ఆయననే వేరు చేయుటను చెయ్యనియ్యండి. చూడండి? వాటన్నిటిని కలిసి ఎదనివ్వండి (మత్తయి 13:24-30) (10)

Reference:

[1]"Proving His Word" (65-0426), par 28
[2]"Questions & Answers On The Holy Ghost' (59-1219), par 442/135b
[3] "God's Only Provided Place Of Worship" (65-1128M), par 40,285-286
[4] "Invisible Union Of The Bride Of Christ" (65-1125), pg. 28, 49
[5]"Trying To Do God A Service" (65-1127B), par. 317a, 258b-259
[6] "Christ Is Revealed In His Own Word" (65-0822M), par. 89
[7]"Spiritual Food In Due Season" (65-0718E), par. 61-63
[8] Remembering The Lord'(63-0122), par 57b-58
[9]"Questions & Answers On The Seals" (63-0324M), par 79-80
[10] "The Fifth Seal" (63-0322), Seal's-Book pg. 348-349
[11]"In His Presence" (62-0909E), par 66,92,72
[12]"Possessing All Things" (62-0506), par.9
[13]"Who Do You Say This Is?" (64-1227), par 156
[14] "Laodicean Church Age/Church Age Book", cpt. 9
[15]"You Must Be Born Again" (61-1231M), par 69b-70
[16]"The Presence Of God Unrecognized' (64-0618), par 94
[17] "Jesus Keeps All OfHis Appointments" (64-04-18E), par. 65
[18] "Trying To Do God A Service" (65-0718M), par. 16b
[19] "God's Provided Place Of Worship" (65-0425), par. 203

Spiritual Building-Stone No. 174 (New 2017) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) Mylavaram Krishna Dist, A.P.,Pin -521 230.

Cell: 8919519207 email: dkattupalli@gmail.com